క్లుప్తంగా

జగనన్న సురక్షతో అర్హులందరికీ న్యాయం



ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

గుడిబండ: జగనన్న సురక్షతో అర్హులందరికీ న్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. శనివారం మండల పరిధిలోని దేవరహట్టి గ్రామ పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో రాష్ట్రంలో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం వచ్చిందన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

గోరంట్ల: స్థానిక మూడో వార్డులోని సాధిక్ లాడ్జీ వెనుక వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ సరోజబాయి, జెడ్పీటీసీ సభ్యులు పాలే జయరాంనాయక్ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక



ఎన్‌సీసీ క్యాడెట్లను ఎంపిక చేస్తున్న దృశ్యం

పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి ఏపీఆర్‌ఎస్‌లో శనివారం ఎన్‌సీసీ సెలక్షన్‌లను నిర్వహించారు. పాఠశాల ఎన్‌సీసీ అధికారి అరుణ్‌బాబు ఆధ్వర్యంలో ఎన్‌సీసీ ఆర్మీ విభాగంలో క్యాడెట్లను ఎంపికను చేశారు. 6ఏ బెటాలియన్ ఆర్మీ అధికారులచే దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి 48 మందిని ఎంపిక చేశారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం



మడకశిర: పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం



రొళ్ల: రత్నగిరిలో పీర్లస్వాములను ఊరేగిస్తున్న దృశ్యం

కులమతాలకు అతీతంగా మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో పీర్ల మకాన్ల దగ్గర సందడి వాతావరణం నెలకొంది. కొన్నిచోట్ల అగ్నిగుండం మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం తెల్లవారుజామునే ప్రత్యేక ప్రార్థనల తర్వాత దప్పు శబ్దాల మధ్య పీర్ల స్వాములు అగ్నిగుండ ప్రవేశం చేశాయి. మరికొన్ని చోట్ల పీర్ల దేవుళ్లను ప్రత్యేకంగా అలంకరించగా పప్పులు, బెల్లం, బొరుగులతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా ప్రాంతాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. - సాక్షిబృందం:



పావగడ: బాబయ్య మకాన్ దగ్గర ఏర్పాటు చేసిన అగ్నిగుండం



హిందూపురం: పట్టణంలో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం



లేపాక్షి: పులమతిలో కొలువుదీరిన పేర్లు



అగళి: ఆలుడి పీర్ల మకాన్‌లో ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం



అమరాపురం: పీరు ఎత్తుకొని అగ్నిగుండంలో ప్రవేశిస్తున్న భక్తుడు



సోమందేపల్లి: చిన్న బాబయ్యపల్లిలో కొలువుదీరిన పీర్ల స్వాములు

చిరస్మరణీయుడు సానిపల్లి గంగాధర్



సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ మంగమ్మ తదితరులు

పెనుకొండ: ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు చిరకాలం గుర్తించుకోదగిన నాయకుడు దివంగత ఎంపీ సానిపల్లి గంగాధర్ అని ఆయన సతీమణి, ఎమ్మెల్సీ సానిపల్లి మంగమ్మ, రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొగాకు రామచంద్ర అన్నారు. గంగాధర్ 18వ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని హరిపురం వద్ద ఉన్న సమాధి వద్ద వారు నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, మహీధర్, చంద్రకళ, శివాజీ, శ్రీరాములు, బోయబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



రామకృష్ణారెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హిందూపురం అర్బన్: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ నాగభూషణం ఆధ్వర్యంలో శనివారం బేవనహళ్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు చౌళూరుకు చేరుకొని దివంగత నాయకుడు రామకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మధుమతిరెడ్డితో వారు సమావేశమయ్యారు. ఎంపీపీ భర్త గంగాధరప్ప, సర్పంచులు నంజప్ప, దేవరాజు, ఆనంద్, వైస్ ఎంపీపీ రామాంజి, రంగనాథ్, సుబ్బిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో సంక్షేమ విప్లవం



గుడిబండ: గడప గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



రొద్దం: సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

- ఎమ్మెల్యేలు తిప్పేస్వామి, శంకరనారాయణ
- జోరుగా సాగుతున్న 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గుడిబండ: నవరత్నాల పథకాల అమలుతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ విప్లవం తీసుకొచ్చారని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. శనివారం మండల పరిధిలోని పీ.ఎన్.పాళ్యం, వద్రహట్టి గ్రామల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూనే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అందాయా? లేదా? అనే విషయాన్ని తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం జగనేనని కొనియాడారు. అర్హత ఉన్న టీడీపీ కార్యకర్తలు, నాయకులకు కూడా సంక్షేమ పథకాలు అందుతుండటమే దీనికి ఉదాహరణ అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఇలాంటి ముఖ్యమంత్రి పాలన చిరకాలం కొనసాగేలా దీవించాలని కోరారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ఆయన అనుచరులు అధికార దాహంతో, మోసపూరిత మాటలతో ప్రజలను నమ్మించేందుకు ఆల్‌ఫ్రీ ప్రయత్నాలు చేస్తున్నారని అప్రమత్తంగా ఉండాలన్నారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రజలు గుర్తించుకునేలా ఏ ఒక్క పని చేయలేదన్నారు. కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, ఎంపీడీఓ రామారావు, ఈఓఆర్డీ నాగరాజునాయక్, సర్పంచులు జగదాంబ, యంజారేగౌడు, రంగస్వామి, సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కె.శివకుమార్, బీసీ, ఎస్సీ సెల్ కన్వీనర్లు పాండు, రమేష్, నాయకులు క్రిష్టప్ప, నాగేష్, గిరిధర్, తిప్పేస్వామి, రామచంద్ర, శివరాజ్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: అమ్మా బాగున్నారా.. జగనన్న అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయా.. ప్రభుత్వ పాలన ఎలా ఉంది..ఎవరైనా పథకాలు మంజూరు చేయడానికి లంచం అడుగుతున్నారా.. అర్హత ఉండి ఎవరైనా ప్రభుత్వ పథకాలు పొందలేకపోయారా? అని అడుగుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ. శనివారం మండలంలోని కసుమర, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజల చెంతకే పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదలకు అభ్యున్నతికి అన్ని విధాల సాయపడుతున్న జగనన్న ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీల నాయకులు, ఎల్లో మీడియా లేని పోని అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఎవరీ మాటలు నమ్మాల్సిన పనిలేదని, ప్రజలకు మేలు చేసే వ్యక్తులను ఎప్పటికీ మరువకూడదన్నారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగార్జున, ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కలిపి శ్రీనివాసులు, ముఖ్య నాయకులు ఎస్ నారాయణరెడ్డి, సోము, గోవిందు, సత్యరెడ్డి, హనుమతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా షెడ్యూల్ దాఖలా ఆస్తిని మా కక్షిదారుడైన యం.వి. సుభాష్ చంద్ర తండ్రి యం.వి.వి. చలం, ముత్తాత గారైన మాకం రంగయ్య 15-01-1947 నాడు దాక్యుమెంట్ నెం. 237/47 ద్వారా హక్కుదారుల నుండి విక్రయం పొంది, హక్కు కలిగి వుండి, తదనంతరము వారసత్వ రీత్యా మా కక్షిదారునికి సంక్రమించి, మా కక్షిదారుడు హక్కు కలిగి అనుభవించుచున్నాడు. షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఇతరులెవ్వరికీ ఎలాంటి హక్కు, అనుభవం లేదు. ఎవరైనా షెడ్యూలు దాఖలా ఆస్తిలోనికి అక్రమ ప్రవేశము చేసిన యెడల మా కక్షిదారుడు తీసుకొనబోవు చట్టపరమైన చర్యలకు బాధ్యులు అగుదురని సదరి ఆస్తిపై ఎవరైన హక్కులు కలవని భావించినా, వారు హక్కు పత్రములతో పాటు క్రింది అడ్రసు వారికి 10 రోజులలోగా తెలియపరచవలెను.

షెడ్యూలు

పుట్టపర్తి రి.డి. హిందూపురం స.రి.డి. కొట్నూరు గ్రామం పొలంలో గల ఆస్తి వివరము.

బిటం నెం.	బాబు	సర్వే నెంబరు	విస్తీర్ణము
1	సర్కారు తరి	428-2	ఎ.సి. 0.89
2	సర్కారు తరి	422-2	ఎ.సి. 1.95
3	సర్కారు తరి	342-2	ఎ.సి. 2.98
4	సర్కారు తరి	419-7	ఎ.సి. 0.57
5	సర్కారు తరి	427-2	ఎ.సి. 0.44
6	సర్కారు తరి	425-1	ఎ.సి. 1.01
7	సర్కారు తరి	428-1	ఎ.సి. 0.66
8	సర్కారు తరి	338-1	ఎ.సి. 1.72
9	సర్కారు తరి	423-1	ఎ.సి. 0.66
10	సర్కారు ఖుష్కి	439-2	ఎ.సి. 1.49
11	సర్కారు ఖుష్కి	447-5	ఎ.సి. 2.65

సి. రామచంద్రారెడ్డి, అడ్వకేట్, 26-4-2065, మేళాపురం, హిందూపురం. సెల్ : 9948666425

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా మా కక్షిదారులైన లేట్ కట్టా క్రిష్టప్ప కుమారులు 1) కట్టా సుబ్రమణ్యం 2) కె.యస్. శంకర్, హిందూపురం గార్ల ముత్తాత అయిన లేట్ కట్టా ఆత్మారామయ్య గారు, షెడ్యూలు దాఖలా ఆస్తిని హక్కుదారుల నుండి 20-05-1932 దాక్యుమెంట్ నెం. 757/32 విక్రయం పొంది, హక్కు కలిగి వుండి, మరణించిన తర్వాత వారసత్వ రీత్యా మా కక్షిదారులకు మరియు వారి సోదరుడు లేట్ చలపతి కుమారుడు, కుమార్తెకు సంక్రమించి, హక్కు కలిగి అనుభవించుకొనుచున్నారు. షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఇతరులెవ్వరికీ ఎలాంటి హక్కు, అనుభవం లేదు. ఎవరైనా షెడ్యూలు దాఖలా ఆస్తిలోనికి అక్రమ ప్రవేశము చేసిన యెడల మా కక్షిదారుడు తీసుకొనబోవు చట్టపరమైన చర్యలకు బాధ్యులు అగుదురని సదరి ఆస్తిపై ఎవరైన హక్కులు కలవని భావించినా, వారు హక్కు పత్రములతో పాటు క్రింది అడ్రసు వారికి 10 రోజులలోగా తెలియపరచవలెను.

షెడ్యూలు

పుట్టపర్తి రి.డి. హిందూపురం స.రి.డి. శ్రీ కంఠాపురం గ్రామం పొలంలో గల ఆస్తి వివరము.

బిటం నెం.	బాబు	సర్వే నెంబరు	విస్తీర్ణము
1	సర్కారు ఖుష్కి	357-5	ఎ.సి. 0.61
2	సర్కారు ఖుష్కి	379-2	ఎ.సి. 5.38
3	సర్కారు ఖుష్కి	379-1	ఎ.సి. 0.98
4	సర్కారు ఖుష్కి	379-3	ఎ.సి. 2.78
5	సర్కారు ఖుష్కి	452-1	ఎ.సి. 6.55
6	సర్కారు ఖుష్కి	452-2	ఎ.సి. 7.88
7	సర్కారు ఖుష్కి	357-1	ఎ.సి. 0.85
8	సర్కారు ఖుష్కి	378-4	ఎ.సి. 0.32
9	సర్కారు ఖుష్కి	378-3	ఎ.సి. 0.82
10	సర్కారు ఖుష్కి	311-2	ఎ.సి. 4.42
11	సర్కారు ఖుష్కి	378-2	ఎ.సి. 0.64
12	సర్కారు ఖుష్కి	326-2	ఎ.సి. 3.00

సి. రామచంద్రారెడ్డి, అడ్వకేట్, 26-4-2065, మేళాపురం, హిందూపురం. సెల్ : 9948666425

వృద్ధులకు పండ్లు ఫలహారాల పంపిణీ

హిందూపురం: మహమ్మద్ ప్రవక్త ఆశయాలకు అనుగుణంగా త్యాగాల జ్ఞాపకార్థం మొహర్రం పండుగను నిర్వహిస్తున్నట్లు యూనైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్‌ఫారూక్ అన్నారు. మొహర్రం పురస్కరించుకుని శనివారం పట్టణ సమీపంలోని సేవా మందిరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు కేకులతో పాటు అన్నదానం అందజేశారు. కౌన్సిలర్ ఆర్షద్ అహ్మద్, ఇబ్రహీం, హాఫిజ్, ఇలియాజ్, సాధిక్, కదిరీష్, జెవీవీ అతావుల్లా, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రమాణ స్వీకారం

హిందూపురం: బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య హిందూపురం నూతన కార్యవర్గం ఎన్నిక పూర్తయిందని, ఆదివారం స్థానిక నానెప్పనగర్ గాయత్రీ ఆలయంలో ప్రమాణస్వీకారోత్సవం నిర్వహించనున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు తెలిపారు. ముఖ్య అతిథులుగా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడుగా ఎస్.దుర్గాప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సతీష్‌శర్మ తదితరులు విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జూదరుల అరెస్ట్

అగళి: మండల పరిధిలోని అగళి, రొళ్ల మండల సరిహద్దు పొలాల్లో శనివారం సాయంత్రం పేకాట ఆడుతున్న ఐదు గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ లావణ్య తెలిపారు. వారి నుంచి రూ.35,040 , నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులపై కేసు నమోదు చేశామన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

పరిగి: మండలంలోని గణపతిపల్లి పెన్నానది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమంగా తవ్వి ట్రాక్టరులో తరలిస్తున్న కగ్గాలప్ప అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నరేంద్ర తెలిపారు. ట్రాక్టరును కూడా సీజ్ చేశామన్నారు.

శనీశ్వరునికి ప్రత్యేక పూజలు



శనీశ్వరునికి హారతి పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

పావగడ: అధిక శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక శనీశ్వరాలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఉదయం 4 గంటలకే భక్తులు దైవ దర్శనానికి క్యూ కట్టారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. నవగ్రహాలకు తైలాభిషేక పూజలు జరిపించారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

హిందూపురం: పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. శనివారం 32, 34 వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం మెరుగుకు కృషిచేయాలన్నారు.

మడకశిర ఎస్‌ఐగా లోకేశ్

మడకశిర: మడకశిర ఎస్‌ఐగా లోకేశ్ నియమితులయ్యారు. ఈమేరకు ఎస్పీ ఉత్తర్వులు జారీ చేసినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఇక్కడ ఎస్‌ఐగా పని చేస్తున్న ఇషాక్‌బాషాను వీఆర్‌కు పంపినట్లు తెలిసింది. అలాగే ఇదే పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ మెడికల్ లీవ్‌పై వెళ్లిన ఎస్‌ఐ సురేష్‌బాబును కూడా వీఆర్‌కు పంపినట్లు సమాచారం.

సంక్షిప్త సమాచారం

నేత్రదానం



కళ్లను దానం చేస్తున్న ఆదెన్న కుటుంబ సభ్యులు

సోమందేపల్లి: సోమందేపల్లికి చెందిన జవ్వాజి ఆదెన్న (75) శనివారం మృతి చెందారు. ఆయన చనిపోయినా మరొకరికి చూపు ఇవ్వాలన్న ఉద్దేశంతో కుటుంబ సభ్యులు ఆయన కళ్లను దానం చేశారు. బెంగళూరుకు చెందిన రాజ్‌కుమార్ ఐ బ్యాంక్‌కు సమాచారం అందజేసి కళ్లను దానం చేయగా గ్రామస్తులు బాధిత కుటుంబాన్ని అభినందించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

అమరాపురం: మండలంలోని హనుమంతనపల్లి సమీపంలో కారు బోల్తా పడింది. స్థానికుల వివరాల మేరకు... శుక్రవారం అర్ధరాత్రి మడకశిర నుంచి కర్ణాటక రాష్ట్రం చెలికెరకు కారులో రామకృష్ణ అనే వ్యక్తి ప్రయాణిస్తున్నాడు. అయితే హనుమంతనపల్లి దగ్గర వేగాన్ని అదుపు చేయలేకపోవడంతో కారు బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు.

మళ్లీ వెలసిన గుడిసెలు

పెనుకొండ: పట్టణంలోని 668 సర్వే నంబర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో శనివారం మళ్లీ గుడిసెలు వెలశాయి. రెండో రోజుల క్రితం పేదలు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని గుడిసెలు వేయగా అధికారులు వాటిని తొలగించారు. ఈ నేపథ్యంలో మరోసారి అదే ప్రాంతంలో గుడిసెలు వేయించారు. ఇదిలా ఉండగా ఒక తహసీల్దార్ డ్రైవర్ ఏకంగా 16 పట్టాలు పొందాడని, అతనిపై చర్యలు చేపట్టాలని సీపీఎం నాయకులు పోలీసులు, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా దానిపై విచారణ సాగుతోంది.

మణిపూర్ ఘటనలపై నిరసన



లేపాక్షిలో నిరసన వ్యక్తం చేస్తున్న అఖిలపక్షం నాయకులు

లేపాక్షి: మణిపూర్‌లో జరుగుతున్న దాడులకు నిరసనగా అఖిలపక్షం నాయకులు శనివారం ఉదయం లేపాక్షిలో నిరసన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో అల్లర్లకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

హిందూపురం: పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. శనివారం 32, 34 వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం మెరుగుకు కృషిచేయాలన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

గోరంట్ల: మండల పరిధిలోని గుమ్మయ్యగారిపల్లికి చెందిన దొమ్మేర నరసింహులు, ఆయన భార్య రత్నమ్మ శనివారం కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా అరెస్టు చేసినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు. వారి వద్ద నుండి 110 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిపై గతంలోనూ ఎక్సైజ్ కేసులు ఉన్నట్లు వివరించారు.

పందుల తరలింపు



పందులను ప్రత్యేక వాహనంలో తరలిస్తున్న దృశ్యం

హిందూపురం: పట్టణంలో విచ్చలవిడిగా పందులను వదిలిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. కమిషనర్ ఆదేశాలతో శనివారం నేతాజీనగర్, మోడల్‌కాలనీ, ధరంపురం, రహమత్‌పురం, మేళాపురం, ముద్దిరెడ్డిపల్లి తదితర ప్రాంతాల్లో పందులను పట్టుకొని దూర ప్రాంతాల్లో వదిలేశారు.

పట్టపగలే చోరీ



బాధితురాలు నాగరత్నమ్మ

పావగడ: ద్విచక్ర వాహనం వెనుక బాక్స్‌లో ఉంచిన విలువైన బంగారు ఆభరణాలను దుండగుడు అపహరించుకెళ్లాడు. పోలీసులు తెలిపిన మేరకు... పావగడ తాలూకా సీకేపురం గ్రామానికి చెందిన నాగరత్నమ్మ శనివారం ఉదయం తన భర్త, కుమారొత్త కలసి ద్విచక్ర వాహనంపై పావగడలోని కర్ణాటక బ్యాంక్ వద్దకు చేరుకున్నారు. వాహనాన్ని నిలిపి ముగ్గురూ బ్యాంక్ ఏటీఎంలో డబ్బు డ్రా చేసుకునేందుకు వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ద్విచక్ర వాహనం వెనుక బాక్స్ తెరిచి ఉంది. ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు వెంటనే బాక్స్‌ను పరిశీలించారు. అందులో ఉంచిన రూ.2 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.20 వేలు నగదు కనిపించలేదు. ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.